Reg. No. M. 3152.

2-2-51 శుక్రవారం

ESTD. 1930

# జమీన్ రైతు

THE 'ZAMIN RYOT' ANDHRA KISAN WEEKLY

3 అణాలు

మేనేజింగు ఎడిటరు: నెల్లూరు వెంకట్రామానాయుడు.

| సంపుటి 23 | సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 5 |
|---|---|---|

## జిల్లాలవారి లెక్క

ఇప్పటివరకు పూర్తయిన రాష్ట్రకాంగ్రెసు సభ్యులలో, ఒకవర్గంవారి అంచనా ప్రకారం, జిల్లాలవారీగా యీ క్రింద కనుపరచిన విధంగా ఓట్లు చీలవచ్చు. సరియైనలెక్క మరొకదఫా!

| జిల్లా | రాష్ట్రకాంగ్రెసువర్గం | మంత్రివర్గం |
|---|---|---|
| శ్రీకాకుళం | 19 | 5 |
| విశాఖ | 9 | 10 |
| తూ॥ గోదావరి | 8 | 11 |
| ప॥ గోదావరి | 3 | 10 |
| తూ॥ కృష్ణ | 2 | 5 |
| ప॥ కృష్ణ | 8 | 0 |
| గుంటూరు | లేవు | లేవు |
| నెల్లూరు | 6 | 10 |
| మద్రాసు | 2 | 2 |
| కడప | 8 | 3 |
| అనంతపురం | 7 | 4 |
| బళ్ళారి | 4 | 0 |
| కర్నూలు | 3 | 0 |
| చిత్తూరు | 10 | 3 |

# రంగాగారు అధ్యక్షుడుగా ఎన్నుకోబడి మిగతా గ్రూపునాయకులతో సంప్రతించి, విశాల దృక్పథంతో కార్యవర్గాన్ని ఏర్పరచే సత్సాంప్రదాయం ప్రవేశపెడితే ఆంధ్రదేశం ఆయనకెంతో ఋణపడుతుంది! ★ ★

ఆంధ్ర ప్రదేశ కాంగ్రెస్ కమిటీ సభ్యుల ఎన్నికలు చాలావరకు పూర్తయిపోయినాయి. ఎన్నికలు జరుగుతుండగానే ప్రారంభమయింది ఏగ్రూపు కెన్ని స్థానాలు అనే ఊహాగానం. దానితోపాటే అధ్యక్ష, కార్యవర్గపు ఎన్నికలు ఎప్పుడు? అయితే, గియితే ఎవరెవరు అభ్యర్థులు?

మొత్తం స్థానాలు 196 అందులో కర్నూలులో ఎన్నికలు జరిగి ఫలితాలు ప్రకటింపబడకుండా వుండిపోయిన స్థానాలతో సహా గత పదిదినాలలో ఎన్నికలు జరిగినవి. 124. ఇదివరకు పోటీలేకుండా ఎన్నుకోబడినట్లు ప్రకటించబడినవి 42. మిగతావాటికి ఏనాడు జరుగుతాయో తెలియదు.

* * *

ఎన్నికలు జరపవచ్చిన మహాకర్త్రే యితర ప్రతినిధులు బొంబాయి బయల్దేరి వెళ్లారుకూడా.

* * *

ఈ ఎన్నికలలో నేర్చుకోవాలంటే చాలా పాఠాలు కనపడతాయి కాంగ్రెసువాదులకు. ఇటు కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు కిల్లి అప్పలనాయుడు బత్తిన రామకృష్ణారెడ్డి మొదలయినవారు ఓడిపోయారు. అటు బులుసు సాంబమూర్తి మొదలైనవారు పోటీలోనికే రాకుండాపోయారు. జిల్లా బోర్డు అధ్యక్షులు మారిన నరసన్న, చెంచురామానాయుడు, కేంద్రరాష్ట్రశాసనసభ్యులు కల్లూరు, బసిరెడ్డి, పిడతల రంగారెడ్డి, రొక్కం రామమూర్తి మొదలయినవారంతా ఎగిరిపోయారు. ప్రకాశం వర్గీయులలో వాడ్రేవు జగ్గరాజు మొదలయినవారుకూడా ఓడిపోయారు.

ఇక రెండోవైపు మంత్రులలోనూ, శాసనసభా సభ్యులలోనూ, రాష్ట్రకాంగ్రెసువర్గంవారు గెలిచినవాళ్లుకూడా వున్నారు. అందులో చేరినవారే బెజవాడ గోపాలరెడ్డిగారు, కంగ్లు కోదండరామరెడ్డిగారు యిత్యాదులు. రాష్ట్ర కాంగ్రెసువర్గం ఎంతగా ప్రయత్నించినా సంజీవరెడ్డిగారిచే "హంసగానం" చేయించలేకపోయారు. ఈవిధంగా జయాపజయాలు రెండు వర్గాలకు వున్నాయి.

* * *

అందుచేత దేశం అంతటా కేడోరోహో ఎన్నికలు జరగవల్సిన సమయంలో ఆంధ్ర కాంగ్రెసువాదులు అన్యోన్యంగా దూషణ చేసుకుంటూ ఎదుటి వారికి ప్రజలలో పలుకుబడే పోయిందని, యీ గెలుపు పదవులను, పర్మిట్లను ఆశపెట్టుట ద్వారానే జరిగిందని కాలక్షేపం చేసేకంటే కాంగ్రెసు ప్రజాప్రభుత్వాలను బలపరిచే ప్రజాసంస్థగాను, కాంగ్రెసు ప్రజాకార్యక్రమాలను అమలు చేసే ప్రభుత్వాలుగాను వర్ధిల్లాలంటే ఐక్యనాయకత్వం కోసం కృషిచేసి ఆంధ్రదేశము సంపదనభివృద్ధి చేసేందుకు కృషి చేయడమే యీ ఎన్నికల నుండి మననాయకులు నేర్చుకోవల్సినపాఠం.

* * *

నేటివరకు ఎన్నికయిన సభ్యులతోనే రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నిక జరగాలా అనే ప్రశ్నపై విరుద్ధభావములు కలిగేయి. రాష్ట్ర కాంగ్రెసువర్గం ప్రతినిధిగా శ్రీ పాకాలనాయుడుగారు అన్ని స్థానాలకు జరిగితేనే గాని అధ్యక్షుని ఎన్నిక జరగకూడదంటున్నారు. మహాకర్తేగారి పీడోగ్రాలు ఉపన్యాసంలో శ్రీ సింహా కూడా అదే అంటున్నారు. అందుచేత రంగా గారి వర్గం వైఖరి అది అని తేలిపోయింది.

* * *

పోతే యీనాటికి జరిగిన 166 సభ్యుల ఎన్నికలలో మెజారిటీ రంగా గారి వర్గముదే అంటున్నారు. వారి అంచనాలు వేరే జిల్లాలవారిగా మరొకచోట వేయబడినవి. పోతే మంత్రివర్గము వారి సభ్యులు ఎవరూ వారిని విడిచిపోరనే భావం వారి నాయకులలో వున్నది. కాని మంత్రివర్గ వ్యతిరేక ముఖాగా వారిలో ఎవరైనా అనుకూలురుగా మారిపోతారేమోననే భయం రాష్ట్ర కాంగ్రెసువర్గాలలో వుంటున్నది. నెల్లూరుజిల్లా బోర్డు ఉపాధ్యక్షులు విషయం ఉదాహరణకు చూడవచ్చు. రాష్ట్ర కాంగ్రెసు వర్గంలో కొందరు ఆయన చివరకు ఎటు వుంటాడనే విషయం నిర్ధారణ చేసుకోలేకుండా వుంటున్నారు.

మంత్రివర్గ వ్యతిరేకముఖాగా వుంటూవచ్చిన ప్రకాశంగారి అనుచరులనుకూడా రంగాగారి వర్గం పూర్తిగా విశ్వసించలేక పోతున్నారు.

అధ్యక్షుని ఎన్నికలోగా తేల్చుకోవల్సిన విషయాలు ఇవన్నీ, ఎందుకైనామంచిది. గుంటూరు, కర్నూలుజిల్లాల పూర్తయినాక పెట్టినట్లయితే నిశ్చయంగా మెజారిటీతో వుంటుందనే ఉద్దేశంతో యీసూచన చేయబడినట్లు స్పష్టంగా కనపడుతోంది.

* * *

కాని కళావర్గం యీ సందిగ్ధావస్థను తమ ప్రయోజనాలకోసం ఉపయోగించాలని ప్రయత్నించడం సహజమేకదా.

ఏమయినా ఫిబ్రవరి నెలాఖరులోగా అధ్యక్షుని ఎన్నికలు జరగడం తప్పదనే అంటున్నారు. శ్రీ పాటిల్ వచ్చి, స్వయంగా జరిపించగలడని అంటున్నారు.

వున్నపాటుగా రాష్ట్రకాంగ్రెసు వర్గానికి అధ్యక్షుడుగా అభ్యర్థి రంగాగారు అవడానికి సంశయంలేదు. అంతా సవ్యంగా జరిగితే కనీసం 15 ఓట్ల మెజారిటీతో గెలవడంకూడా నిశ్చయం.

కాని మంత్రివర్గంపక్షంలో ఎవరు అభ్యర్థులు తేలలేదు. కళా స్వయంగా పోటీచేస్తారన్నారు కొందరు. కాని విశ్వసించదగిన విషయం కాదు. పోతే వల్లూరి రాజుగారిని, ఏ. సి. సుబ్బారెడ్డిగారిని యిదివరకు అనుకున్న అధ్యక్ష అభ్యర్థులు. కాని వీరి పేర్లు యిప్పుడు వినపడటంలేదు. శ్రీ గోపాలరెడ్డిగారి పేరును వుభయవర్గాలకు సామరస్యంగా ప్రతిపాదించవచ్చునన్నదికూడా వుత్త గాలికబురు మాత్రం. ఇంకా వారి అభ్యర్థి ఎవరో ఖచ్చితంగా తెలియడంలేదు.

ఒక్క విషయంమాత్రం తెలుస్తోంది. ప్రకాశంగారు నిలబడతానంటే మంత్రివర్గంవారు బలపరచడానికి సిద్ధముగా వున్నట్టుంది.

ప్రకాశంగారు ఏంచేస్తారో చూడాలి? ప్రకాశంగారి అనుచరులుమాత్రం ఆయన రంగాగారినే బలపరుస్తారని అంటారు.

♦♦♦ ♦♦♦ ♦♦♦

కాని యీ ఎన్నికల గుణపాఠం చెప్పాలంటే, అమలుచేయాలంటే ఒకేమార్గం కనపడుతోంది. రంగా, ప్రకాశంల ఆమోదంతో ఎవరు అధ్యక్షుడయినా మిగతా గ్రూపునాయకులుగా వ్యవహరిస్తున్నవారితో సహా వారి అనుచరుల సంఖ్యను బట్టి విశాలభావంతో కార్యవర్గమును ఎన్నుకోవడం. అది ప్రాతిపదికగా ఒక సాంప్రదాయాన్ని

— [illegible]

## ఆంధ్ర రాజకీయాలు

# చిత్రజగత్

ఆమంచర్ల

## కర్దార్ దర్శకత్వంలో నిర్మితమైన "దాస్తాన్"

### వీణా, రాజకపూర్ ల రమణీయ అభినయం, కర్దార్ ప్రతిభావంతమైన దర్శకత్వం, నౌషద్ భావయుక్తమైన సంగీతం, దివేచాగారి హృదయంగమమైన ఫొటోగ్రఫీ చిత్రానికి వన్నె చేకూర్చాయి

కర్దార్ దర్శకత్వంలో నిర్మింపబడిన "దాస్తాన్" చిత్రం మనం మామూలుగా చూచే హిందీచిత్రాల జాబితాలో చేర్చటానికి వీల్లేదు. "దర్ద్" "దిల్లగి" "దులారి" ఇవన్నీ ఒక ఎత్తు. "దాస్తాన్" ఒక ఎత్తు. కథ ఎంత స్వల్పమైనదైనా, శిల్పంలో సౌందర్యం ఉట్టిపడుతుంది. సాంకేతికంగా చిత్రం చిక్కని హెచ్చుస్థాయిలో ఉండటంవల్ల, సమర్థులైన నటీనటుల అభినయకౌశలానికి నైపుణ్యంతో కూడిన కర్దార్ దర్శకత్వానికి, మరింత సొబగుచేకూరింది. వాస్తవంగా, ఇన్నేళ్ళగా కర్దార్ తీస్తున్న చిత్రాలలో "దాస్తాన్" అత్యుత్తమమైనదని నిస్సందేహంగా చెప్పవలసి ఉంటుంది.

"దాస్తాన్" ఒక ధనికకుటుంబంలో, అహంభావపూరితమైన ఒక యువతిమూలంగా చెలరేగిన సంక్షోభాన్ని చిత్రిస్తుంది. రాణి అనే పేరుగల ఈ రమణి ముఖమండలంలో ఎగతాళికైనా నవ్వు కనిపించదు. ఎప్పుడూ మూతి బిగింపే, ఎప్పుడూ క్రోధాన్ని వెదజల్లే క్రూరమైనమాపులే అందుకే తమ్ములిద్దరూ "అది అక్క కాదు, "సిపాయి," అక్క కాదు మనపాలటి శతృవు" అని వాపోతారు. తండ్రిచేరదీసిన అనాథ బాలికను, తమ్ములిద్దరూ ఆరాధిస్తుంటే ఈ రాణి సహించలేదు. తన కుత్సితమైన మనస్తత్వంలో ఆ అనాథబాలికను ఆత్మహత్యకుగురిచేసి, రాజ్ జీవితాన్ని విషాదసముద్రంలో త్రోసిస్తుంది. ఈ "రాణి "పాత్రను ప్రశంసనీయంగా పోషించిన వీణాను అభినందించితీరాలి, తప్పన్నది లేకుండా, చాలా చక్కగా నటించింది.

గంభీర మార్గంలో నడిచే కథను, ఏలాటి ఉపకథలు లేకుండానే వినోదవంతం చేయగల్గడంలో కర్దార్ క్రొత్తత్రోవ తొక్కాడు. ప్రధానపాత్రియైన రాజ్ ప్రేక్షకులను హాయిగా నవ్విస్తాడు. నవ్వించడంకానీ, హృదయాలు కదిలించి ఏడ్పించడంకానీ రాజకపూర్ కే సాధ్యమైనట్లు అనిపిస్తుంది. రాజ్ కపూర్ అభినయకౌశలాన్ని. ప్రత్యేకంగా పొగడనక్కరలేదు.

ఇతరనటీనటులలో ప్రత్యేకంగా మెచ్చుకోదగిన గొప్పతనం కనిపించకపోయినా, అందరూ చక్కగా వారివారి పాత్రలను పోషించి చిత్రాన్ని విజయవంతం చేసారు.

కథా పోషణలో క్రొత్తదనం, దర్శకత్వంలో ప్రతిభ కనబర్చిన కర్దార్ ను ముఖ్యంగా మెచ్చుకోవాలి. సంగీత దర్శకుడు నౌషద్ కూడా నేర్పు ప్రదర్శించాడు. ముఖ్యంగా ఆర్కెస్ట్రా సంగీతం భావయుక్తంగా ఉన్నది. కానీ పాటలు ఇదివరకు విన్నవే మళ్ళీ విన్నట్లు తోస్తుందేకాని, నవ్యత కనిపించడంలేదు. ఫోటోగ్రఫీ రమణీయంగా ఉండి, సర్వవిధాలా ఒక చక్కని ఇంగ్లీషు చిత్రం చూస్తున్నట్లు తోచింది. కథను సుఖాంతంగా చేయడానికి వీలున్నా, సమాజకను చెదపడకుండా, విషాదాంతంగానే ముగింపుచేసినందుకు కూడా మ్యాటికర్ వీక్షకులవారిని మెచ్చుకోవాలి.

## సినిమా వార్తలు ★

### మద్రాసుకు సోవియట్ చిత్రకళా రాధకుల ఆగమనం

సోవియట్ రష్యానుండి భారత దేశానికి వచ్చిన ప్రపంచ ప్రఖ్యాత ఫిలిందర్శకుడు పుడోవ్ కిన్' సోవియట్ నటశాగ్రిణి చర్కాసోవ్ ప్రభృతులు మద్రాసుకువచ్చారు. గత జనవరి 31 తేదీ సాయంత్రం దక్షిణభారత ఫిలిం పరిశ్రమల తరఫున మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పి. వి. రాజమన్నారుగారి అధ్యక్షతన సన్మానపత్ర మివ్వబడింది.

### ఏ. వి. యం. వారి 'ఒకరాత్రి'

"జీవితంలో చిత్రం దెబ్బతో ఆంధ్రలోకానికి సుపరిచితులైన ఏ. వి. యం. ప్రొప్రైటర్లు, ఈసారి మూడుభాషల్లో—(హిందీ, తెలుగు, అరవం) "ఒకరాత్రి" అనేచిత్రం నిర్మిస్తున్నారు. "సంసారం" పురాణ్యన సాంఘిక చిత్రాలకు తగుననిపించుకొన్న నాగేశ్వరరావు "ఒకరాత్రి"లో ప్రధాననటుడు. ప్రధాననటి, "నీదలపాట్లు"లో విద్యామెత్తి. పల్లి—లలిత.

### ఫిబ్రవరి చిత్రాలు

నాగూర్ దర్శకత్వంలో పూర్తికాబడిన "చంద్రిక", కోటవాలవారి "తిలోత్తమ", రోహిణీవారి "నిర్దోషి", త్రిమూర్తిఫిలిమ్సువారి "ఆకాశరాజు" ఫిబ్రవరినెలలో విడుదలకానున్నవంటున్నారు.

### నిర్మాణంలో

వాహినివారి "మల్లీశ్వరి," విజయావారి "పాతాళభైరవి," "చంద్రహారం," "పెళ్ళిచేసిచూడు", వైవి. రావుదర్శకత్వంలో "మానవతి," "మంజరి," ప్యాటీ పిక్చర్ వారి "రూపవతి," విజయలక్ష్మీవారి "పేరంటాలు," యం. ఆర్. ఏ వారి "మల్లి," ప్రకాష్ వారి "దీక్ష," రాజేశ్వరి వారి "సౌదామిని"— ఇవన్నీ ఇంకా నిర్మాణదశ దాటలేదు.

### బొంబై ప్రభుత్వం ఫిలిం నిడివి నిర్బంధం తొలగించింది.

1949 సెప్టెంబరులో బొంబై రాష్ట్ర ప్రభుత్వం చిత్రాల పొడుగు 11 వేలఅడుగులకు మించరాదని విధించిన నిర్బంధం తొలగించ బడింది.

సెమిని వాసన్ "మంగళ" విడుదలకు ఆటంకం విరగడైందన్నమాట!

బొంబై నగరంలోనూ, ఆ రాష్ట్రంలోని ఇతర చోట్లనూ మంగళను విడుదల చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయట కూడా.

## లోకాభిరామాయణం

చుండి జగన్నాథం

ఈ కష్టకాలంలో అనేక పర్యాయములు, దేశహితార్థము ఒక సంయుక్త సంఘటన అవసరమని హెచ్చరించి యుండుట పాఠకులు గుర్తెరుగుదురు. నేటికి పెద్దలకు అట్టి సన్మతి లభించినందుకు, పరమానందముగానున్నదని వేరుగ చెప్పవలెనా?

ఆహారము, వస్త్రము, యుద్ధము సమస్యలు మూడూ ముప్పటగా మనల్ని ఎదుర్కొని, ఏడిపించుచున్నవి. ఒక పార్టీ పలుకుబడి, దాని ప్రభుత్వమూ - రెంటినీ పరిష్కారము చేయుట సాధ్యముగాదని తేలినది. అన్యమార్గము అన్ని పార్టీలను కలుపుకొనిపోవడమే. మాదవదానిని పరిశీలించి, ఇదమిత్థమని నిర్ణయించుటకు ప్రధానమంత్రిగారొక్కనికి శక్తిచాలకపోగా, తనపార్టీలో ఒక ప్రబలమైన కూటమికి పోటీగానైనా, తదితర పక్షములను కూడగలుపుకుని తెచ్చుట తప్పనిసరియైనది.

★

ఆహారం మనకు కొరత ఏర్పడిందని అస్సాం భూకంపానికిపూర్వమే, బీహారు వరదలకుముందే ఆంధ్రదేశపు గాలివానకు లోగడనే తెలిసినది. కాని అతిధైర్యంతో, అమిత సాహసంతో మన సర్కార్ వారు ధాన్యాదుల దిగుమతిని కట్టిపెట్టినారు. సాహసమని ఎందుకన్నారూ అంటారా, చెబుతాను వినండి.

బెంగాల్ క్షామం సంగతి సందర్భాలు విచారించిన కమిషన్ వారు ఇచ్చిన సలహాప్రకారం ఆహారం అవసర పరిస్థితికొరకై నిల్వలో వుంచవలసినబాధ్యత ప్రభుత్వంవారిపై వుండెను. అందు కోసమైనా, కొరతవిషయం నిస్సందేహంగా నిర్ణయమైన తరుపరి, ధాన్యాదులను దిగుమతి చేయవలసివుండెను. ఇనప్పటికి, అటువంటి దుస్సా—

—కొరత 10 వ పేజీలో

గవర్నమెంటువారిచే వుత్తమమైనదిగా పరిగణింపబడి, వివిధప్రాజెక్టులలో వుపయోగింపబడిన

దిఇండియా

సిమెంట్సు లిమిటెడ్ వారి

'శంకర్ బ్రాండు'

పోర్టులాండు సిమెంటునే

మీ శాశ్వత కట్టడములకు వుపయోగించండి

కట్టడముల గట్టిదనమునందును

పూతలు పగుళ్లుపోయక బిగుతు

యేర్పరచి అందము యిచ్చుట

యందును ప్రత్యేకత ...... ...... ......

★

డిస్ట్రిబ్యూటర్లు:—

మారడుగు పెంచలయ్య శె

అండు బ్రదర్సు,

సంతపేట నెల్లూ

## సాహిత్యగోష్ఠి (కొరవ)

# ....పరిపూర్ణపు బ్రదుకిచ్చేది కావాలి, నవకవనానికి

—:o:—

ఎక్కడో తప్పటిలో, ప్రాముఖ్యత నిచ్చిందే ఒక్కొక్కప్పుడు చాలా హీనంగా చిత్రింపబడుతూ వున్నది. గుడిపాటి వెంకటచలంగారి నిష్కల్మషంగా చెప్పు కథలు వ్రాస్తే గొప్ప సాహిత్యం కావచ్చు కాని చలంగారి వ్రాతలు మాది ఇతరులు పులినిజూచి నక్క వాతలు వేసుకున్నట్లు వెర్రిగా వ్రాస్తే అసహ్యంగా వుంటుంది.

కవిత్వం గురించిన నా మాటలు అభ్యుంకి ఉంచాను. నవలకు, నాటకాలకే అవకాశం లేనప్పుడు మహాకావ్యాలు ఎక్కడనుంచి వస్తవి? ఇటీవలి కవిత్వమంతా ఖండకావ్యాలలోనే రెండు మార్పులు ముఖ్యంగా కనుపిస్తున్నవి.

పాత ప్రబంధాల్లో సామాన్యజనుల జీవితం లేదనే చెప్పవచ్చును. ఎంతసేపూ రాజులూ, రాజకుమార్తెలూ, గంధర్వులూ, అప్సరసలూ, ఆ కను వాళ్ళ ఆధునిక వాఙ్మయంలో కొందరు కవులు హాలికుల జీవితం, కార్మికుల బాధలు కవిత్వంలోకి తీసుకొనివచ్చారు. అప్పటి కవిత్వకథనం జాలి,లక్ష్మణం, సానుభూతితో సహితోయుంది. రామిరెడ్డి "కృషీవలుడు" చూడండి.

ఫలముల్ మెక్కెడివారు అత్యులసాస్వాద
క్రియా గోల్పరి
పలుమాఱుమ్మఘనర్త్వ మున్నతుల సంభావిం
తురే గాని తి
త్ఫల హేతుక్రమ వృత్తమున్ దలపరవ్వారై
నట్రీరమా
కలితుల్యోగ్యముల కిఖజించుచు నినుంగన్నెత్తి
యేయం జూతురే.

అయినా "అనుదిన మెట్లు కష్టపడ నావిధి వ్రాసెనటంచు నీమదింలనవకు, కర్షకుండ!" అని అంటాడు కవి. ఇటీవల కవిత్వంలో కవి దృక్పథం మారింది. అనిసెట్టిగీతం వినండి:

లేవరా! లేవరా!
కూడులేని నీడలేని సోదరా!
లోకపు సిరిసంపదలకు
మనకూ పాత్త్యుండిరా.

* * *

శ్రామికుల కరమ్ములతో
బంతులాకు పాలకులను
పరిగతి ఎత్తిపుట్టనతో
సంహారించవలెనురా
లేవరా లేవరా!
నీడలేని సోదరా
మరింతాగి నగరాల్ నర
రక్తంలో వాట్యమాడి
సడలిన మన పల్లెలకుగు
పడుము విరగద్రొక్కనురా
లేవరా! లేవరా!
కూడులేని నీడలేని సోదరా!
లోకపు సౌందర్యానికి
మనకూ పాత్త్యుండిరా.

ఎవరు కాదనగలరు? కాని ఈ ప్రచార మే నా కవిత్వానికి పరమావధి అనే సందేహం నాకు కలుగుతున్నది.

ఇంకో మార్పు ఏమిటంటే, ఇదివరకు శృంగారం కవిత్వానికి జీవగర్రగా ఉండేది. ఇప్పుడు వెనకబడ్డది. "లోకముతో మనకేటికి లోలాక్షిరా పోదము" అనే ధోరణి అదృశ్యమైపోతూ వుంది. దానితోపాటు మెత్తదనము, లియ్యదనము తగ్గిపోతూవుంది. కఠినత్వం, కర్కశత్వం ఎక్కువవుతూవుంది. నవకవనానికి ఏమి కావాలో శ్రీశ్రీ చెప్పింది వినవలసినిస్తున్నాను యిందులో క్రుటం.

సిందూరం రక్తచందనం బంధూకం సంధ్యారాగం
పులింపిన వేడినెత్తురూ ఎగరేసిన ఎర్రని జెండా
రుద్రాలిక నయనజ్వాలిక కలకత్తా కాళికనాలిక
కావాలోయ్ నవకవనానికి.

ఇంతవరకు అనుసరిస్తున్నారు. సరే కాని. శ్రీ శ్రీ ఇంకా ఏమో చెప్పాడు. ఆ విషయం మరిచిపోతున్నారేమో! ఏమిటని అంటారా—

కదిలేదీ కదిలించేదీ
మారేదీ మార్పించేదీ
పాడేదీ పాడించేదీ
పెనునిద్దర వదిలించేదీ
పరిపూర్ణపు బ్రతుకిచ్చేదీ
కావాలోయ్ నవకవనానికి.

పరిపూర్ణంగా అంగీకరిస్తున్నా
సిది ఆలాంటి కవనం?

(ఆలిండియా రేడియో సౌజన్యంతో)

---

## రైతు పంచాంగం

### : గమనిక

1951 జనవరి 26 తేదీ మొదలు ఫిబ్రవరి 12 తేదీ వరకు కుంభరాశిన. కుజ, గురు, శుక్ర, రాహువుల, కలియుటవలన సామంత రాజుల వలన భయము.

### శుభముహూర్తములు

1951 ఫిబ్రవరి 10, 11, 15, 16, 19. తేదీలలో శుభ కార్యములు చేయవచ్చును.

### మాఘమాసము

51 ఫిబ్రవరి 7 తేదీ మొదలు మార్చి 7 తేదీ వరకు మాఘమాసము యీ మాసమున దేశ భేదములచే శుక్లపక్షమున అల్పవృష్టియున్నను ఎండలు బహుళపక్షమున అధికముగాయుండును.

### పుదయాస్తమయములు

ఫిబ్రవరి 1 తేదీ మొదలు 10 తేదీవరకు ఉ॥ గం॥ 6-32 ని అ॥ గం॥ 5-56 ని.

### ఫిబ్రవరి

| | | | |
|---|---|---|---|
| 3 శని. | ద్వాదశి | రా॥ 7-35 | గం॥ వ |
| 4 ఆది. | త్రయోదశి | సా॥ 5-17 | గం॥ వ |
| 5 సోమ. | చతుర్దశి | మ॥ 3-15 | గం॥ వ |
| 6 మం. ● | అమావాశ్య | ,, 1-6 | గం॥ వ |
| | మహోదయ పుణ్యకాలము. | | |
| 7 బుధ. | మాఘ శు॥ పాడ్యమి | ,, 12-9 | గం॥ వ |
| 8 గురు. | విదియ | ,, 11-20 | గం॥ వ |
| 9 శుక్ర. | తదియ | ,, 11-0 | గం॥ వ |

వి.రా:— 1951 ఫిబ్రవరి 6 తేదీ పుష్య బహుళ అమావాశ్య మంగళవారం శ్రవణనక్షత్రం వ్యతీపాత నామయోగమున మహోదయ పుణ్యకాలము

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

---


## జమీన్ రైతు

| | |
|---|---|
| సంవత్సరం చందా | 10-0-0 |
| అర్ధ సం॥ర చందా | 5-0-0 |

పరిణామ శూలలకు
Gastric Deuodenal Ulcers
దివ్యఔషధము



ఈ వ్యాధి ఆహారము జీర్ణము అగునప్పుడు యేర్పడును. కడుపు శూలలు ఎన్ని సంవత్సరముల నుంచి యుండినను ఎంతపోడు వుప్పు సేవించి యుండినను - ఏవయస్సులో యుండినను గ్యారంటీగా 100/-కి నూరు కేసులు బాగుచేయబడును. 15 రోజులకు సరిపడు ఔషధం 20-0-0 రూ.
అనేక వేలమందికి బాగుచేసి యున్నాను.
పి. సుబ్రహ్మణ్యం — లక్ష్మీపురం — నెల్లూరు
(పరిణామశూలలకు స్పెషలిష్టు)

మీరు కోరే అన్ని రకముల వస్త్రములు యీ దిగువ షాపులలో
ధరలు సరసముగా దొరుకును.
శ్రీ మహాలక్ష్మీ స్టోర్సు
వెంకటగిరి కలపొప్పు
ట్రంకురోడ్డు * నెల్లూరు.
(మరియు)
శ్రీ వెంకటలక్ష్మీ స్టోర్సు
చిన్నబజారు * నెల్లూరు

నమ్మకమయిన నగలవర్తకులు
గుండాల పేరారెడ్డి
చిన్నబజారు - నెల్లూరు.
మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. కోరిన ఆర్డరు యిస్తే వెంటనే చేసి యివ్వబడును.



శాస్త్రీయమైన
భృంగామలక తైలం
*
కల్పాశ్రమము
నెల్లూరు

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.)
పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును.
డాక్టర్ పిళ్లా పాపయ్య పాత్రుడు అండ్ బ్రదర్సు
11, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు.
కుంభకోణము బ్రాంచి: 7, సారంగపాణికోవిల - తూర్పువీధి.
తిరుచునాపల్లి బ్రాంచి: 15, పుగళియపిళ్లెవీధి - తెప్పకుళం. P.O.
— అన్ని మందులషాపులలోను దొరుకును

వీటా * అశోక
స్త్రీలపాలిటి వరప్రసాదిని
శ్వేతరక్తప్రదరము—బహిష్టుశూలలు—బహిష్టుబద్ధము—నడుమునొప్పి—నిద్రలేకుండుట బలహీనము మొదలగు గర్భకోశ వ్యాధుల పోగొట్టి టానిక్కుగా పనిచేయును—
వెల సీసా రు 2-8-0 లు
సి. ఆర్. గోపాల్ బ్రదర్సు — ట్రంకురోడ్డు — నెల్లూరు.

'నేతాజీ ఆమ్లా' హేరాయిల్
చల్లదనము నిచ్చును — కండ్లు మంటలు పోగొట్టును
అధికశ్రమ — వేడివలనకల్గు తల — మాడు నొప్పులను పోగొట్టును
వనమూలికలతో కలిసి సువాసన చేర్చబడియున్నది.
అన్ని షాపులలో దొరకును
ఏజంటు: సీతారాం జనరల్ స్టోర్సు ఏజన్సీస్.
బెజవాడ - సికింద్రాబాద్ - బరంపురం

# విశాలాంధ్ర

వివిధ జిల్లాల వార్తలు

## ఒంగోలు ప్రాంతంలో దుర్భరక్షామం

### శ్రీ గోగినేని వెంకయ్యగారి ప్రకటన

**ఒంగోలు ప్రాంతంలో దుర్భరక్షామం**

గుంటూరుజిల్లా మెట్టతాలూకాలలో ముఖ్యముగ ఒంగోలుతాలూకాలలో కాటకబాధ తీవ్రమయినది.

ఈ ప్రాంతములో 30 అంగుళముల వర్షము పడును. ఈ సంవత్సరము 3 అంగుళముల వర్షము గూడా కొన్నిచోట్ల పడలేదు. తీరప్రాంతమునకు 10 మైళ్ల దూరములోపల మాత్రము 5 అంగుళముల వర్షము పడినది. ముందు పైరులువేయుటకే పదును లేకపోయినది. పైర్ల పేర్లుమాత్రము పడినవి. రూపాయపంటకు రెండు అణాలు పంటగూడా లేకుండ అనేకచోట్ల మాడిపోయినవి. చెరువులలో నీరులేక పైర్లు పూర్తిగ ఎండిపోయినవి. ఒంగోలుతాలూకాలో పెద్దచెరువగు భవనాశి కాలువల మరమ్మత్తు ఆలస్యముగచేసి నీరు వదలినందున నాట్లు ఆలస్యమై తెగులుపడి మాడిపోయినవి.

అసలే ధాన్యంకొరతతో బాధపడు యీ ప్రాంతంలో నిర్బంధముగ ప్రొక్యూర్ మెంట్ డిసెంబరులోకూడ చేయుటవలన ధాన్యములేదు. ఆహారధాన్యము ప్రభుత్వం రేషనింగు ప్రకారము గూడ క్రమముగ సరఫరాచేయకపోవుటవలన ప్రజలు విపరీత బాధపడుచున్నారు. ఇతర ప్రాంతములకు పోవుచున్నారు. ఇచ్చటి జనాభాలో మూడవవంతు యిప్పటికే తుంగభద్రపనికి, మాగాణి ప్రాంతమందలి పనులకు వెళ్ళిపోయినారు. కరువుప్రయుక్తముమీద బ్లాక్ మార్కెట్ లో ధాన్యము రూపాయకు సేరుకూడ దొరకుట కష్టమగుచున్నది. ముందేమి కానున్నదో తోచుటలేదు. ప్రజలు లేచిపోవక తప్పనిసరి యగుచున్నది. పశువులకు మేతలేక చచ్చుట, ఇతరులకమ్ముచుండుట తరుచుగ జరుగుచున్నవి.

కనుక ప్రభుత్వము వెంటనే యీ దిగువచర్యలు తీసికొనగోరుచున్నాను.

ఉభయ గోదావరులు, కృష్ణాజిల్లాలనుండి వెంటనే పశువులకు వరిగడ్డిని తీసికొనివచ్చుటకు వాగినుల నుచితముగ సరఫరాచేయుట.

రోడ్లువేయుట, చెరువులు మరమ్మతుచేయుట వగైరా కరువుపనులను ప్రారంభించవలెను. కోరినవారికి బావులు త్రవ్వుటకు గ్రాంటు మంజూరు చేయవలెను.

విత్యుంతర్వైరాల ధాన్యములు రేషనింగు ప్రకారము క్రమముగ యివ్వవలెను.

ధాన్యము డెల్టాప్రాంతమునుండి తీసికొనివచ్చుటకు అవకాశములు కల్పింపవలెను.

రైతులకు బావులద్వారా పైరులు సాగుచేసుకొనుటకు లోను (Loan) పద్ధతిమీద వాటర్ ఇంజనులు సరఫరాచేయవలెను.

పన్నులవసూలు ఆపిచేయవలెను.

ఈ ప్రాంతములో ప్రొక్యూర్ మెంట్ ను వెంటనే ఆపిచేయవలెను.

## లోకాలోకనం

[6వ పేజీ తరువాయి]

ఇండియా సూచించకపోలేదు. కాని, అమెరికా పాలకులు ఇట్టి సూచనలను ఆలోచించేస్థితిలోలేదు—

ఇండియా మాత్రమే కాదు; జపాన్ నాయకులుకూడా ఇట్టిధోరణినే వెల్లడిస్తున్నారు — ఏమంటే? జపాన్ ఆర్థిక, రాజకీయ భవిష్యత్తు ఆసియాదేశాలలో పెనవేసుకొని వున్నదికాని, ఐరోపా దేశాలతోను, అమెరికాతోను మాత్రం కాదు.—

చారిత్రకంగా, జపాన్ ఆర్థికచక్రం చైనా, ఇండో చైనా మొదలైన దేశాలలోగల "మార్కెట్ల" పైఆధారపడి తిరుగుతూవచ్చింది. చైనా మొదలైన దేశాలనుండి జపాన్ కు ముడిసరుకులు అతి చౌకగా లభ్యంఅవుతాయి. అట్టి చౌక ముడిసరుకులతో వస్తూత్పత్తినిపెంచి, చౌకగావస్తువులకు సరఫరాచేస్తూ, జపాన్ పారిశ్రామికంగా బలపడింది ఇకముందు జపాన్ కు ఆర్థికంగా పుష్టికలుగ వలెనంటే ఇదేమార్గం. కానీ, రెండోయుద్ధం జరిగి, జపాన్ అమెరికాకు తొత్తురాజ్యంగా మారిపోయినప్పటినుండి, జపాన్ ఆర్థిక జీవనమే తారుమారైంది. జపాన్ ఆర్థిక శక్తిని నడుపుతున్నది నేడు అమెరికా. గనుక, జపాన్ ఏ వాణిజ్య వ్యవహారాన్ని నిర్వహించాలన్నా, అది యంతా అమెరికా ద్వారానే జరగవలసి వున్నది. అయితే, అమెరికా, జపాన్ ను ఒక రక్షణ స్థావరంగంగా మాత్రమేగాక, ఒక వాణిజ్య ప్రదేశంగా కూడా వినియోగించు కొంటున్నది. జపాన్ పరిశ్రమలకు అమెరికా ముడివస్తువులను అందించవలసి వుంటుంది. ఆ ముడిసరుకులను కోనాలంటే విపరీతమైన ధరలుపెట్టాలి— ఇక జపాన్ పారిశ్రామిక శక్తి ఎలా బలపడుతుంది? కనుక, అమెరికాతోగాక, చైనా మొదలైన దేశాలతోనే స్నేహ సంబంధాలను పెంచుకొని, బాగుపడవలెనని జపాన్ నాయకులు ఆలోచిస్తున్నారు. కానీవారి ఆలోచనలు ఆచరణ రూపమందడానికి అమెరికా పెద్ద ఆటంకమై పోతున్నది—

యుద్ధంలో పరాజితమై, నిరాయుధమై: నిర్వలమై పడివున్న జపాన్ తోలు పండవలెనంటే అమెరికా జపాన్ నుండి తరలిపోవాలి. ఇందుకు ఏదోఒక ఒడంబడిక ముమ్ముందుగా జరుగవలసి వున్నది. అయితే ఆఒడంబడిక జరుగడానికికూడా వేయివిఘ్నాలు ఏపడుతున్నాయి – అసలు మూడోయుద్ధం మునుముందురాకుండావుంటేగదా, జపాన్ ఆశిస్తున్న ఏ ఆశలైనా ఈడేరటానికి?

ఇక జపాన్ పతితజీవితం ఉద్ధరితమయ్యేది ఎప్పుడు? ఎట్లు? అనేదే పెద్దప్రశ్న...!!;

### గాంధీస్మృతి

దీనాతంత్రుల మేలెంచి పుత్రికల్
వింతైన గీతావళిన్
స్థాయివాత్రితమిగిర్చు రాల్గురుగగా
తానంబు గాపాడుచున్
గాణల్ వాడెడి దేశమంతటను
శ్రీ గాంధీ సుచారిత్రముల్
క్షోణీరాజ్య మహింస పూర్వకముగా
కోర్కిల్ల సాధించుటల్

—వారణాసి సుబ్రహ్మణ్యశాస్త్రి.




పంజు : లక్ష్మీరాజ్యం

ఆంధ్రదేశమంతటా 6-వ వారం

★ ★ ★

నెల్లూరు: మణిలో 3వవారం

ప్రదర్శింపబడుచున్నది.

★ ★

సాధనావారి మహత్తర సాంఘికచిత్రం

సంసారం

నాగేశ్వరరావు • యన్. టి. రామారావు • రేలంగి • దొరస్వామి • బాలసరస్వతి • పుష్పలత నటించారు—

✻

దర్శకుడు : ప్రసాద్

నిర్మాతలు :

కె. వి. కృష్ణ — సి. వి. రంగనాథదాస్


Printer & Publisher N Sreeramamurthy Zamin Ryoth Power Press, 170 Thipparajuvari St. Nellore.